నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 11 సంచిక: 429 బుధవారం, 31 జులై 2024 పేజీలు - 6 వెల : 3/-




# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్. 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లో 6వేల 98 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక మంగళవారం (జులై 30) రెండో విడతలో భాగంగా లక్షన్నర వరకు రుణమాఫీ నిధులు విడుదల చేయనున్నారు. ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో.. 2 లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో రైతుల రు-ణమాఫీ కోసం మొత్తం 31 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. కాగా మంగళవారం లక్షన్నర రుపాయల వరకు రుణాల మాఫీని అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు రూ.7 వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తం మూడు విడతల్లో రు-ణమాఫీ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈనెల 19న మొదటి విడత రుణ మాఫీ ప్రారంభించింది. మొదటి విడతలో సుమారు 10.83 లక్షల కుటుంబాలకు చెందిన పదకొండున్నర లక్షల ఖాతాల్లో రూ.6 వేల కోట్లు జమ చేయచేశారు. అయితే ఆధార్ నంబరు, ఇతర వివరాలు సరిగ్గా లేకపోవడం వంటి కారణాలతో సుమారు 17 వేల మందికి రుణమాఫీ డబ్బులు జమ కాలేదు. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు రుణాలను ఆగస్టు 15లోగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# గిరిజన మహిళల కోసం చంద్రబాబు కీలక నిర్ణయం



గిరిజన మహిళల సంక్షేమంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇకపై డోలీ మోతలు కనిపించకూడదని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. నెలలు నిండిన గర్భిణీల కోసం గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీ వసతి గృహాలు మళ్లీ ప్రారంభించాలన్నారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. ఈ సంస్థల కార్యకలాపాల వేగం పెంచాలని సూచించారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్ లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. డోలీ మోతలపై మానవీయకోణంలో ఆలోచించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు సీఎం. గిరిజన సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో మంత్రి సంధ్యారాణి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వచ్చే నెలలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు సీఎం. తేనె, హార్టికల్చర్, కాఫీని ప్రొత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వాటిని సమగ్రంగా ఉపయోగించుకుంటే గిరిజనుల జీవితాల్లో మార్పులు తేవచ్చని చెప్పారు.

# చరిత్ర సృష్టించిన మహిళా షూటర్..



## మనూ భాకర్‌పై ప్రశంసల వర్షం

పారిస్: భారత షూటర్ మనూ భాకర్ చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. మనూ భాకర్ తొలుత మహిళల10మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో, ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలిచింది. గతంలో ఇండియా తరపున ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్లలో నార్మన్ ప్రిచార్డ్ ఉన్నారు. 1900 సంవత్సరంలో జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనే అతను ఆ రికార్డును అందుకున్నాడు. 200 మీటర్ల హార్డిల్స్, 200 మీటర్ల రేస్‌లో.. నార్మన్ ప్రిచార్డ్ సిల్వర్ పతకాలను గెలిచారు.

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద.

# ఏడుగేట్లు ఎత్తివేత..



శ్రీశైలం : ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతున్నది. దీంతో అధికారులు ఏడు క్రస్ట్‌గేట్లను 10 అడుగులమేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం జూరాల ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి నుంచి 19,653 క్యూసెక్కులు, క్రస్ట్‌గేట్ల ద్వారా 2,61,543 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. సుకేశుల నుంచి 1,07,246 క్యూసెక్కుల నీరు విడుదలై సాయంత్రానికి 3,88,460 క్యూసెక్కుల నీరు చేరుకోగా.. రిజర్వాయర్ నుంచి 4,13,178 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలైనట్లు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 207 టీఎంసీలుగా ఉన్నది. కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 25,684 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటితో విద్యుత్ ఉత్పత్తి ద్వారా చేసి దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు శ్రీశైలం జలాశయం డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో శ్రీశైలం రహదారులన్నీ పర్యాటకులతో సందడిగా మారాయి. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు శ్రీశైలం బాటపడుతున్నారు. మరో వైపు రిజర్వాయర్‌కు వరద పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా ఎవరూ వెళ్లొద్దని సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. మంగళవారం ఉదయం టూరిజంశాఖ అధికారులకు, మత్స్యకారులకు నోటీసులు జారీ చేశారు. నీటి ప్రవాహం తగ్గే వరకు పడవలు నడపొద్దని సూచించారు.

# ప్రముఖుల ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

రాముని కోసమే జీవితం అంకితం చేసిన గొప్ప రామభక్తుడు
– గజ్వేల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్:సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా వారికి మంగళవారం నాడు వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేషి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ రామనామమే ఊపిరిగా రామకోటి నామాన్ని లిఖింపజేస్తూ ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నుండి రాముని సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రామభక్తుడు అన్నారు.ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమురవెల్లి సంపత్, నాయకులు నంగునూరి విజయ్, చకిలం సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిద్దేశ్వర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్ ముట్టడించిన బిజెపి, ఓబీసీ మోర్చా



మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ, ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ముట్టడించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అందరికీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపు కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ లందరికీ రిజర్వేషన్లు పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి,గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ మరచి గొల్ల కురుమలను తప్పుదోవ పట్టించిన రేవంత్ రెడ్డి బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లో చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఒక లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి... ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. బి. సి.కులాల కోసం ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారులకు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచి కత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తాను. అని రేవంత్ రెడ్డి ఎక్కడ బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఆరు నెలల్లో ఇస్తామని బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస-్తున్న ముఖ్యమంత్రిని భారతీయ జనతా పార్టీ, ఓబీసీ మోర్చా ప్రశ్నిస్తుంది. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల స్కాంకు అవినీతికి తెరలైపిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ . మున్నూరుకాపు. గంగపుత్ర గౌడ కులస్తులకు. పద్మశాలి.. విశ్వకర్మ. రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం. కనీసం క్యాబినెట్ లో నిర్ణయాలు తీసుకోలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చామని, కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. గత గడిచిన వారం నుండి అన్ని తహసిల్దార్ కార్యాలయంలో తహసీదారులకు వినతి పత్రాలు అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ కంకణం కట్టుకుంది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మెదక్ టౌన్ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## 'ఇళ్లను క్రమబద్ధీకరించండి : ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 59 జీవో కింద డబ్బులు చెల్లించిన అర్హులైన వారి ఇళ్లను నిబంధనల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించాలని బొల్లారం బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఇప్పటికి ఇళ్లను క్రమబద్ధీకరణ చేయకపోవడంతో పేద ప్రజలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.



# పీర్ల పండుగలో పాల్గొనాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రంలో వచ్చేనెల 3వ నిర్వహించనున్న పీర్ల పండుగ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని నిర్వాహకులు మంగళవారం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డికి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరుతూ నిర్వాహకులకు విరాళాన్ని అందజేశారు.

# అల్లా కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలి

– కాంగ్రెస్ యువ నాయకులు నరేందర్ రెడ్డి

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:అల్లా కృపతో మండల ప్రజలు



ఆనందంగా ఉండాలని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు ఎం. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆలీ అబ్బాస్ పీర్ల జాతరలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా మంబాపూర్ గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం పీర్ల పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని ప్రశంసించారు. ఆ అల్లా కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు యాట దయానందు, లక్ష్మణ్, నాగరాజు, రాజు, మండల నాయకులు రామ గౌడ్, మేకల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సంఘం కుమార్, అజర్, హరీష్, నవీన్, విష్ణు, దినేష్, అజయ్, సుధాకర్, ఎం.ఎన్.ఆర్ యువసేన సభ్యులు, మైనారిటీ నాయకులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామములో మెడికల్ క్యాంపు నిర్వహించండి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మండలం కేశవపురం గ్రామంలో గత 15 రోజులు నుండి గ్రామంలో అనేకమంది ప్రజలు జరపీడీతులుగా ఇబ్బంది పడుతున్నారు కీళ్ల నొప్పులు ఒంటి నొప్పులు జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారు వెంటనే కేశవరం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి బాధితులని కాపాడవలసిందిగా అధికారులను కోరుతున్నాం

# జూనియర్ రీసెర్చ్ ఫెలోకు ఆహ్వానం



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఎసీ) సౌజన్యంతో, హెదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సెన్స్లోని రసాయన శాస్త్ర విభాగం, డెంగ్యూ ఫీవర్కు సమర్థవంతమైన చికిత్సను అందించే లక్ష్యంతో చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డెంగ్యూకి వ్యతిరేకంగా కొత్త చికిత్సా విధానాలకు మార్గం సుగమం చేసే వినూత్న పరిశోధనపై దృష్టి, సారించేందుకు గాను మెడిసినల్ కెమిస్ట్రీ రంగంలో ఔత్సాహిక పరిశోధకులకు ఇదో మంచి అవకాశంగా ప్రధాన పరిశోధకుడు డాక్టర్ రాంబాబు గుండ్ల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ప్రథను శ్రేణిలో ఆర్గానిక్ లేదా మెడిసినల్ కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ (ఎమ్మెస్సీ) చేసినవారు దరఖాస్తు చేయొచ్చన్నారు. అయితే సీఎస్ ఐఆర్-య-ూజీసీ-నెట్, గేట్, డీబీటీ లేదా ఐసీఎంఆర్ వంటి జాతీయ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జేఆర్ఎఫ్ ఎంపికైన అభ్యర్థికి (నెట్/గేట్ అర్హులకు) నెలకు రూ.31 నేలతో పాటు ఇంటి అద్దె అలవెన్సు, అర్హత సాధించని వారికి నెలకు రూ.25 నేలతో పాటు ఇంటి అద్దె చెల్లిస్తామని, గరిష్ట నయో పరిమితి 35 ఏళ్లగా డాక్టర్ రాంబాబు స్పష్టీకరించారు. అర్హత గల అభ్యర్థులు వారు విద్యా ధ్రువీకరణ పత్రాలు, అనుభవ లేఖలు, కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)తో పాటు వారి బయోడేటాను డాక్టర్ రాంబాబు గుండ్ల, ప్రొఫెసర్, రసాయన శాస్త్ర విభాగం, గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, హెదరాబాద్కు ఓ వారం రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 98 49 86 99 330 సంప్రదించాలని లేదా %తీస్త్రబఅఘ్ఖుఏస్త్రట్ఖుఎ.వఒబ% కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం తెలియజేస్తానని, అయితే ఇంటర్వ్యూకు హాజరు కావడానికి ఎటువంటి ప్రయాణ భత్యం (టీఏ) లేదా రోజువారీ భత్యం (డీఏ) చెల్లించబోమని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు



మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. హుస్సేన్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి అంజనేయులు: డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) మొదటి సంవత్సరము కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు తెలంగాణ రాష్ట్రంలో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు మరియు 18 ఆగస్టు 2024 చివరి తేదీ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఆయా డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను పొందొచ్చని వెల్లడించారు.ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును ఆగష్టు 18వ తేదీ లోపు ఆన్ లైన్ లో చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా ఆగష్టు 18వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్ లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 7382929570/580, 040-23680290/291/294/295 టోల్ఫ్రీ నెం.18005990101 లో సంప్రదించొచ్చని సూచించారు.

డిగ్రీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయిన వారు, 2015-16 విద్యాసంవత్సరం నుండి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది ఆగష్టు 18, 2024.

ఈ విషయంలో ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా. తిరుమల్ రెడ్డి ని సంప్రదించగలరు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడినటువంటి రుణమాఫీ 2024 లో భాగంగా రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు విడుదల లో భాగంగా రెండో విడత లక్ష యాభై వేల లోపు పంట రుణం కలిగిన రైతులకు నిధుల విడుదల కార్యక్రమం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ నందు పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడింది. మంగళవారం ఇందులో భాగంగా ఈ కార్యక్రమం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్ నందు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో రైతుకు సరైన సమయంలో రుణమాఫీ చేయడం ద్వారా తన పెట్టుబడి ఖర్చులకు మరియు ఎరువులు పురుగుమందుల అవసరాలకు రుణమాఫీ నిధులు పనికి వస్తాయని క్షేత్రస్థాయిలోని రైతులను రుణ విముక్తి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో రుణమాఫీ నిధులను విడుదల చేయడం జరిగిందని రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తాయని ఇప్పటివరకు మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 47,968 మంది రైతులకు 238.81 కోట్లు నిధులు జమ కావడం జరిగిందని ,ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లాలోని 21,517 మంది రైతులకు 202.98 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, రెండు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 69,495 మంది రైతుల కు 441.79 కోట్ల నిధులు జమ కావడం జరిగిందని తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న ఫిర్యాదులున్న క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు



ఏర్పాటు చేయడమైందని అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమకు రుణమాఫీ సంబంధించిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అదేవిధంగా రుణమాఫీ జరిగిన రైతుల ఖాతాలను రెన్యువల్ చేసి రైతులకు కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతులకు రుణమాఫీకి సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు మరియు బ్యాంకు అధికారులకు మధ్య సమన్వయపరదాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి , జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అనుమతి లేని మట్టి మాఫియా పై చర్యలు

## తీసుకోండి తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అనువ-ంతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన కొండాపూర్ గ్రామస్తులు . మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ శివారులో గల కొందరు మట్టి మాఫియా సర్వేనెంబర్ 231 లో మట్టి వాహనాలకు అనుమతి తీసుకుని దానిని మొత్తం కంపెనీలకు తరలించాలని అదే అనుమతి పత్రంతో అధికారులను బురిడీ కొట్టించి కంపెనీలకు తరలిస్తున్నారని తెలిపారు. అదే అనుమతి పత్రంతో 154 సర్వే నెంబర్లు అనుమతి లేకుండ మట్టిని ఇతర కంపెనీలకు తరలిస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు అటవీ అధికారుల అనుమతి లేకుండా కొండాపూర్. రంగయ్యపల్లి శివారులో గల అటవీ ప్రాంతంలో కందకాన్ని తొలగించి రోడ్డు వేసి మట్టిని తరలిస్తున్నారని వారు తెలిపారు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు గ్రామ శివారు నుండి కొంతమంది అక్రమంగా మట్టి రవాణా చేస్తూ పెద్ద పెద్ద గుంతలు అటవీ లో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి ప్రభుత్వ ఆస్తికి గండి కోరుతున్నారు పెద్ద ఎత్తున గుంతలు తీయడంతో చుట్టూ ప్రక్కల రైతుల పశువులు మూగ జీవాలు నీటికోసం వెళ్లి అందులో పడి చనిపోయే ప్రమాదం పొంచి ఉంది కావున దయచేసి ఇట్టి అక్రమ మట్టి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొండాపూర్ గ్రామానికి చెందిన రైతులు గ్రామస్తులు తెలిపారు స్పందించిన తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందిని పంపించగా 2 టిప్పర్ లను పట్టుకున్నారు గ్రామస్తులు ఫిర్యాదు పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటానని ఆయన వారికి హామీ ఇచ్చారు

# పూరి గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలి మరియు వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలని బి కే ఎం యు ఆధ్వర్యంలో ఏవో పరమేష్ వినతిపత్రం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ జూలై 31 : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సిద్ధాపురంలో కాలనీలో ఈ సందర్భంగా బి కే ఎం యు జిల్లా కార్యదర్శి ఎం .తాజుద్దీన్ మాట్లాడుతూ సిద్ధాపూర్ కాలనీ సర్వేనెంబర్ 260 పూరిపాకలు వేసుకున్న వారికి పోసిషన్ పట్టాలు మంజూరు చేయాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వ్యవసాయ కూలీలకు వ్యవసాయ బంధు అనగా సంవత్సరానికి ₹12000 వెలు చెల్లించాలని ఉపాధి హామీ కూలీని ఏడాదికి 200 రోజులుపనిదినాలు పెంచాలని . రోజుకు రూ 700 రూపాయలు కులీ చెల్లించాలని స్థలం ఉండి నిర్మించుకోలేని నిరుపేదలకు నిర్మాణానికి 6 ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని 50 సంవత్సరాల నుండిన వ్యవసాయ కూలీలకు నెలకు రూ 6000 వేల పెన్షన్ మంజూరు చేయాలని ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో బికేఎంయు మండల కార్యదర్శి ముంగి రమేష్



వి పాండు మున్నూరు సునీత అనిత తదితరులు పాల్గొన్నారు

# అనంత సాగర్ లో పని చేయని బీఎస్ఎన్ఎల్: బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ రాక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ జూలై 31: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల గతవారం రోజులుగా కొండాపూర్ పరిధిలోని అనంతసాగర్, సైదాపూర్ గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ రాక కాల్స్ కలవడం లేదని, ఇంటర్నెట్ రాక వినియోగదారులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. బీఎస్ఎన్ఎల్ పని చేయక పోవడం తో ఇతర నెట్ వర్క్ లలోకి మారుతున్నమని కొంతమంది వినియోగదారులు చెబుతున్నారు. వారం రోజులుగా బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ రాక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నా బీఎస్ఎన్-ఎల్ అధికారులు మాత్రం రిపేర్ చేయకోవడం చూస్తుంటే అధికారుల పని తీరుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

# రుణమాఫీ తొ రైతుల ఆనందం.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట నిలుపుకొని రెండవ విడుతల బాగంగా మంగళవారం లక్షన్నర రుణ మాఫీ వరకు మాఫీ చేసి రైతును రాజుగా నిలబెట్టినాడని రైతు సమన్వయ సమితి ఆది అధ్యక్షుడు సురేందర్ రెడ్డి తెలిపారు మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలో రైతుకు వేదిక వద్ద ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి సింధు రైతులు పాల్గొన్నారు రుణమాఫీ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు

# ఘనంగా విష్ణు జన్మదిన వేడుకలు



మర్రిగూడ వాస్తవ తెలంగాణ :విద్యార్థి నాయకుడు దామెర భీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఫ్లోర్ లీడర్ మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు పాశం సురేందర్ రెడ్డి ఆశీర్వాదాం తీసుకున్నారు ఈ సందర్బంగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియచేసారు అదేవిదంగా దామెర భీమనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేసారు అభిమానులు వివిధ గ్రామాలలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు

# నిర్బంధాలతో కార్మిక పోరాటాలను ఆపలేరు

మర్రిగూడ వాస్తవ తెలంగాణ : చలో హైదరాబాద్ కు వెళుతున్న కార్మికులను, సిఐటియు నాయకులనుఅరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తే కార్మిక పోరాటాల ఆగమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆశాలుగ్రామపంచాయతీ కార్మికులు ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారని ఎక్కువమంది అట్టడుగు వర్గాలకు చెందిన పేదలని మీరు వేతనాలు పెంచాలని పర్మినెంట్ చేయాలని గత సమ్మె ల సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అనేకమార్లు శాంతియుతంగా వినతి పత్రాల రూపంలో ప్రభుత్వానికి విన్నవించిన చలనం లేని పరిస్థితుల్లోనే కార్మికులు చలో హైదరాబాద్ పోరాటానికి పిలుపునిచ్చారని అన్నారు. చలో హైదరాబాద్ కు తరలివచ్చి ప్రభు కార్మికులు వైద్యరంగంలో ఆశాలు గ్రామపంచాయతీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో అర్ధాకలతో కాలం గడుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇవే సంఘాలు పోరాడితే ఆ సమస్యలు న్యాయమని మద్దతు ఇచ్చిన వారే నేడు ఆ పోరాటాలను నీరుగార్చడం కోసం పోలీసులు ఉ వ యో గి ం చు కో వ డ ం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ యూనియన్లతో చర్చించి న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.





# కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు.



-రుణమాఫీతో అనేక కుటుంబాలకు మేలు
-కాంగ్రెస్ మరోసారి రైతు ప్రభుత్వం అని నిరూపించింది
-తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి

వాస్తవ తెలంగాణ కోదాడ: కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తూ మరోసారి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరికీ గడువులోగా ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని తీసుకుర్న నిర్ణయం హర్షణీయమని ఆయన అభివర్ణించారు. రుణమాఫీతో నియోజకవర్గంలో చాలా కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదన్నారు. గతంలో కూడా ఒకేసారి రుణమాణీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుంతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తున్నట్లుగా స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.

# లైట్ మోటార్ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు**
**కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**

వాస్తవ తెలంగాణ కోదాడ: లైట్ మోటార్ వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ. మల్లేష్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద లైట్ మోటార్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి మాట్లాడారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట రిత్య నేరమని హెవీ లైసెన్స్ కానీ బ్యాడ్జి కలిగి ఉన్న డ్రైవర్లు మాత్రమే డ్రైవింగ్ చేయాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని రాత్రి వేళ డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తగినంత విరామం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రమాదాలు జరగకుండాప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ ఎరగని రామయ్య, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వి ఎస్ యూ లో హెల్మెట్ పై అవగాహన కుదురుస్తూ బైక్ ర్యాలీ.

నెల్లూరు, వాస్తవ తెలంగాణ: కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీ నందు హెల్మెట్ పై అవగాహనను కల్పించి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు గారు బైక్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా వారి ప్రాణాలను కాపాడుకోగలరని తెలుపుతూ, హెల్మెట్ ధరిస్తే ప్రమాద సమయాల్లో హెల్మెట్ మనల్ని కాకుండా మన కుటుంబాలకు కూడా రక్షణ వలయంగా ఉండి మనలను కాపాడుతుందని అటువంటి హెల్మెట్ ను ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా వాడాలని సూచించారు. అలాగే యూనివర్సిటీలో ప్రతి ఒక్కరు కూడా విధిగా హెల్మెట్ ను ధరించే విధంగా ఒక సంర్కులర్ ను జారీ చేయాలని విశ్వవిద్యాలయ సచివులు డాక్టర్ కె. సునీత గారిని ఆదేశించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్ జడ్జి కే.వాణి గారు బైక్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ హెల్మెట్ వాడకం ద్వారా దేశంలో అనేకమంది పెద్ద పెద్ద రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించుకొని తిరిగి వారు మంచి జీవితాన్ని సాగిస్తున్నారని అధ్యయనాల ద్వారా తెలిసిందని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగాన్ని వారు అభినందించారు. అనంతరం వారు బైక్ ర్యాలీని ప్రారంభించారు ఈ బైక్ ర్యాలీలో స్వయంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు గారు విశ్వవిద్యాలయ సచివులు డాక్టర్ కే సునీత గారు హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ యూనివర్సిటీ నుండి కాకుటూరు గ్రామం మీదగా వెళ్లి జాతీయ రహదారి మీదుగా తిరిగి యూనివర్సిటీకి చేరుకుంది ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్ విజయ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి మహేందర్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి, ఎన్.ఎస్.ఎస్ నోడల్ ఆఫీసర్ నీలమణికంఠ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# లాల్ మహారాజుకు ప్రత్యేక పూజలు



మర్రిగూడ వాస్తవ తెలంగాణ :మర్రి గూడ మండలం ఖుదభక్షు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి బండ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన మరమ్మ పండుగ సందర్భంగా మరమ్మకు ప్రత్యేక పూజలు చేసి అలాగే సేవ లాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసిన గిరిజనులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తండా వాసులకు ఇచ్చిన మాట ప్రకారం మారమ్మ గుడి సేవలాల్ గుడి నిర్మించటం జరిగింది తండా వాసులకు ఎల్లపుడూ అండగా ఉంటానని సురేందర్ రెడ్డి అన్నారు గుడి నిర్మాణానికి అన్ని విదలుగాసహకారం చేసిన పాశం సురేందర్ రెడ్డి.గారిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తండా వాసులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్. సుధాకర్ నాయక్ మాజీ వార్డు సభ్యులు ఆంబోతు లక్ష్మణ్. నాయక్ జాటవాత్ కలమ్మ హన్ మంత్ నాయక్ రమవాత్. పాండు నాయక్ ఆంబోతు. బల్బం నాయక్ ఎండి. జావిద్ కొర్ర శ్రీనివాస్ నాయక్ పందుల పాండు గౌడ్ కొర్ర రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కమిషనర్ మర్యాదపరంగాల్సిన గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల



ఖమ్మం వాస్తవ తెలంగాణ: పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ది.30.07.2024 ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో పోలీసు కమిషనర్ సునిల్ దత్ గారిని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో సత్కరించి, పూల మొక్కను బహుకరించారు... వీరితోపాటు ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నా

# శివాలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్ర సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి భక్తుల నుంచి విరాళాలు కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన రేణుక నరసింహ ఆలయ నిర్మాణానికి 5 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ



సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ట్యలెంట్ స్కూల్లో ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ జూలై 31:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీ కృష్ణవేణి ట్యలెంట్ స్కూల్ నందు ఆషాఢ మాసం బోనాలు ఉపాధ్యాయులు స్టూడెంట్స్ తో కలిసి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రిన్సిపాల్ సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంబికా పి ఈ టి వసిరం ఉపాధ్యాయులు స్టూడెంట్స్ పాల్గొన్నారు

# రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం: అంజయ్య

**రైతు రుణమాఫీ పట్ల తెలంగాణ సర్కార్ కు కృతజ్ఞతలు**

కూసుమంచి, వాస్తవ తెలంగాణ న్యూస్ : అనుకున్న సమయం కంటే ముందుగానే రైతులకు రుణమాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నామని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం రెండవ విడత రైతులకు రూ.1.50ల లోపు రుణమాఫీ చేయగా, నేరుగా రైతుల ఖాతాలోకి నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి నిరూపించిడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల పక్ష ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సాటి చెప్పారని అన్నారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ ఓ చరిత్ర అని, ఆ పథకం అమలు చేసే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. ఒక వైపు ప్రకృతి వర్షాల రూపంలో రైతులకు ఆనందాన్ని ఇస్తుంటే మరో వైపు తెలంగాణ ప్రభుత్వం రైతు రు-ణమాఫీ తో రైతులు మరింత సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం వంటకాలల పాటు చల్లగా ఉండాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు.



# సాహితీ శిఖరం సినారె కు ఘనంగా అక్షర కవితాంజలి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: తెలుగు భాష పరిరక్షణకు ,మరో వైపు సమాజ చైతన్యానికి పాటు పడుతూ నిరంతరం అక్షర కృషి చేస్తున్న అక్షర కౌముది సేవా సంస్థ చేసే కార్యక్రమాలు అజరామరంగా నిలుస్తాయి అని అక్షర కౌముది సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ అన్నారు.సోమవారం జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డాక్టర్. సినారె జయంతి సందర్భంగా కవి సమ్మేళనం కార్యక్రమం ను మల్కాజ్ గిరి లో నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి విజయ లక్ష్మీ మాట్లాడుతూ సాహితి శిఖరం సినారె సాహిత్యం పై కవులు తమదైన శైలిలో సినారెకు అక్షర కవితా కుసుమాలు సమర్పించడం ఎంతో ఆనందదాయకం అన్నారు.మిత్ర బృందం సహకారం తో ఏర్పాటు అయిన అక్షర కౌముది సంస్థ పేరుకు తగ్గట్టే సమాజ సేవలో నిరంతరం అనేక కారక్రమాలు చేస్తూ పలువురి మన్ననలు అందుకొన్నదని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో అత్యంత ప్రముఖమైన జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డా సినారె సాహిత్యం కవి సమ్మేళనం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు కవులు పేర్కొన్నారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమాల తో పాటు ముఖ్యంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికి తీయడానికి అక్షర కౌముది సంస్థ అనేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి బాల సాహిత్య వేత్తల ద్వారా శిక్షణ ఇప్పించడం ఎంతో ముదావహం అన్నారు.ఒకవైపు యువ కువులను ,రచయితలను ప్రోత్సహిస్తూ వివిధ ప్రక్రియల్లో కవితా రచనలు చేయిస్తూ వారిలో సాహిత్య సంపదను పెంచడానికి ,సంస్థ నిర్వహించే కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి మాట్లాడుతూతెలుగు సాహిత్య రంగంలో సినారె, సాహిత్యం అజరామరంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు వక్తృత్వ, పాటల పోటీలు ,కవి సమ్మేళనం ను నిర్వహించి సాహిత్య సేవలో సంస్థ నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు.,ఇది అంతా సంస్థ కార్య వర్గం సమిష్టి కృషి అని అన్నారు.అంతే కాకుండా సంస్థ వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు ఇవ్వటం , ఎవ్వరి వద్ద నుంచి పైసా ఆశించ కుండా నిస్వార్థ సేవ చేస్తున్న గర్వించ దగ్గ సంస్థ అక్షర కౌముది సంస్థ ఒక్కటి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా చిరంజీవి తులసి ఆముక్త ప్రా ర్థన గీతం ఆలపించారు. కార్యక్రమంలో , ఉపాధ్యక్షులు , తాళ్లూరి వెంకట కృష్ణ, సహాయ కార్యదర్శి బి మాధవి, , కవులు కళాకారులు, పాల్గొన్నారు




# ఆత్రేయ పాఠశాలలో ఘనంగా బోనాల పండగ



ఆర్మూర్ జులై 30 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ పట్టణంలో గల జర్నలిస్టు కాలనీ లోని ఆత్రేయ పాఠశాలలో మంగళవారం ఘనంగా ఆషాడ మాస గ్రామదేవతల బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. చదువుతో పాటు ఆటపాటలు ,సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియడం మరియు వాతావరణ మార్పుల ద్వారా వచ్చే అంటువ్యాధుల నివారణకు ఈ పండుగలో వాడే వేప నిమ్మ లాంటి ప్రకృతి మూలికల ప్రాధాన్యత వివరిస్తూ ప్రకృతి తోనే మానవ మనుగడ ముడిపడి ఉంది కాబట్టి వన సంరక్షణ ప్రాధాన్యతను చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ మాధురి, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు రాజేష్,వంశీ,విష్ణు, రాకేష్, ధనలక్ష్మి, స్వరూప, ప్రణిత, శివాని, రవళి, రజిత, భవాని, సాగరిక, నవ్యశ్రీ మరియు విద్యార్థిని విధార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాల



కూసుమంచి వాస్తవ తెలంగాణ: జూజ్జులరావుపేట, రాజుపేట గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన కందాళ ఉపేందర్ రెడ్డి జూజ్జులరావుపేట, రాజుపేట గ్రామాలలో ఇటీవల మరణించిన నాదెండ్ల నరసింహారావు, సోలిపురం దుర్గమ్మ వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కూసుమంచి పిఎసిసి సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, ఎంపీటీసీ బజ్జూరి రామిరెడ్డి.. ఎస్సీ, ఎస్టి, బీసీ, మహిళ, సోషల్ మీడియా, యూత్ అధ్యక్షులు గోపే రాము, కోటి జాదవ్, నూకల మల్లయ్య, అలివేలు మంగమ్మ, వడ్యా బాలకృష్ణ, తంగేళ్ల బుచ్చిబాబు దాసరి బాలకృష్ణ, మరియు నాయకులు పడిశాల గోపి, ఉప్పలయ్య, సంద్ర బజార్, రవీందర్ రెడ్డి, దాసరి వెంకన్న, అరవపల్లి ఉపేందర్ గౌడ్, రామ్మూర్తి, రాజేష్, రామారావు, వడ్యా సైదులు,భానుత్ శ్రీను నాయక్,బజారు, శీను, సురేష్, శీలం శంకర్, ఉదయ్, రమేష్, బొడ్డు నరేందర్, వడిత్య రవి, వీరబాబు, శ్రీను, స్థానిక నాయకులు కందాళ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు మాఫీ చేయాలి

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

వాస్తవ తెలంగాణ ప్రతినిధిరామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నానా ఇబ్బందులను గురి చేస్తున్నదని, రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు మాఫీ చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేయడం జరిగింది.కానీ రైతులకు కొన్ని షరతులు విధించి సగం మంది రైతులకు మాత్రమే మాఫీ చేయడం జరుగుతుంది.కావున ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ పూర్తిగా మాఫీ చేయాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది అలాగే రామన్నపేట మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరి అయిన సబ్ కోర్టుకు స్థల సేకరణ అప్పుడే చేయడం జరిగింది. దానిని త్వరితగతిన ప్రారంభించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు నీల దయాకర్, బందల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు ,దోమల సతీష్ ,రేఖ యాదయ్య, పున్న వెంకటేశం ,ఎస్.కె చాంద్ ,ఎండి అమీర్, బత్తుల వెంకటేశం, జాడ సంతోష్, ఆవుల నరేందర్, బొడ్డు అల్లయ్య, రామిని



లక్ష్మణ్, మిర్యాల మల్లేశం, కోనూరు శ్రీనివాస్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, మెట్టు శ్రీనివాసరెడ్డి పైల్ల ప్రతాపరెడ్డి జాల అమరేందర్ రెడ్డి పులిపలుపుల వీరస్వామి కోనూరు అంజన్ కుమార్ చిన్న పాక రమేష్ కళ్లెం స్వామి మేడి రాజు నారపాక రమేష్ చెరుకు ఉపేందర్ బొజ్జ కోటమ్మ కుక్కు సాయి విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంత వర్షారంభ సమావేశం లో పాల్గొన్న ఇందూర్ విభాగ్ ప్రధానాచర్యులు

**-సమావేశం లో పాల్గొన్న ఆర్మూరు పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ ముద్ర కోల**

ఆర్మూర్ జూలై 30 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్ : శ్రీ సరస్వతీ విద్యా పీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా 28,29,30 జూలై తేదీలలో జరిగిన వర్షారంభ సమావేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రీ సరస్వతీ శిశు మందిరాల కమిటీ లు,ప్రిన్సిపల్స్ అందరూ పాల్గొనడం జరిగినది. ఈ యొక్క వర్షారంభ సమావేశం లో కమిటీ సభ్యలకు,ప్రిన్సిపల్స్ కు తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ అకడమిక్ ఇయర్ అనగా 2024-25 సంవత్సరానికి గాను పాఠశాలలో నిర్వహించు విషయాల పైన మరియు పిల్లలకు అందించే విషయ పరిజ్ఞానం పైక తగు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాల ప్రిన్సిపల్ వినోద్



కుమార్ ముద్రకొాల, భింగల్ పాఠశాల ప్రిన్సిపల్ నర్స రెడ్డి, కామారెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం, అంకెక్షకులు గంగన్న,వెల్మల్ ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై అసెంబ్లీలో ప్రసంగించడం హర్షనీయం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మండలంలోని భోగారం,



సిరిపురం, వెల్లంకి, మునుగోడు, పోచంపల్లి లో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల విషయంలో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీ లో ప్రసంగించడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ నెలలో మొహరం( పీర్ల) పండుగ కి భోగారం గ్రామానికి వచ్చిన సందర్భంగా వేడుకలలో భోగారం గ్రామంతో పాటు పలు గ్రామాలలో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల, జీవన విధానం, ఎదుర్కొంటున్న సమస్యల గురించి వినతి పత్రం అందజేయడం జరిగిందని, ఇక్కడి పరిస్థితుల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మంగళవారం ఎమ్మెల్యే అసెంబ్లీ లో ప్రస్తావించి, పరిష్కారం చేయాలని మాట్లాడటం హర్షణీయమని, ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే వేముల వీరేశం కి సాయి కుమార్ గౌడ్ ప్రత్యేక

# రామస్వామిని పరామర్శించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి




ఆర్మూర్ జూలై 30, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి. శ్రావణ్ :మక్లూర్ మండల కేంద్రము మాక్లూర్ మండలం రామస్వామి క్యాంప్ కి సంబంధించిన అరుణ్,దీప దంపతులు డీఎస్సీ ఎగ్జాం కోసం సిద్దిపేట వెళ్తుండగా మార్గమధ్యమంలో రామాయంపేట దగ్గర కారు, బస్సు ఢీకొనడం వలన ప్రమాదం జరిగింది. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కి ఫోన్ కాల్ రాగానే వెనువెంటనే స్పందించి అమీర్ పెట్ లోని (%ఔజుూా-చీజుూా% ) వెల్నెస్ హాస్పిటల్ కు అరుణ్, దీప వారి ఇద్దరు పిల్లల్ని తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య బృందంతో మాట్లాడి వారిని పరామర్శించి ఓదార్చడం జరిగింది.

# భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి పలారం బండి ఊరేగింపు

ఆషాడం మాసం అమ్మవారికి ఎంతో ప్రత్యేకమైనది.. భక్తులు ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు తర్వాత పలారం బండి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారు. మల్కాజ్గిరి లోని పివిఎన్ కాలనీలో ఘనంగా భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి పలారం బండి ఊరేగింపు ఎంతో ఘనంగా కుటుంబ సభ్యులు స్థానిక కార్పొరేటర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బంధువులు ఇతర స్నేహితులు కాలనీవాసుల మధ్య ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోతరాజుల ఆటలు శివసత్తుల పూనకాలు డిజె సౌండ్స్ కుటుంబ సభ్యుల సంతోషాలతో కూడిన నాట్యాలతో అమ్మవారి పలారం బండి ఊరేగింపు ఎంతో ఘనంగా అద్భుత రీతిలో భాస్కర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఊరేగింపు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ.అమ్మవారి కరుణ కటాక్షాల వల్ల ప్రతి సంవత్సరం పలారం బండి ఊరేగింపు ఎంతో అట్టహాసంగా వైభోగంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని అమ్మవారి దయ ఎల్లప్పుడూ మా కుటుంబం పైన మా స్నేహితుల పైన మా సన్నిహితుల పైన అందరి పైన కూడా ఉండేలా వేడుకుంటానని ప్రతి సంవత్సరం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడానికి అమ్మవారి కరుణాకటాక్షాలు నాపై మా కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మవారిని ఈ సందర్భంగా వేడుకుంటున్నాను అని అన్నారు.అలారం బండి ఊరేగింపులో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా స్నేహితులకి బంధువులకు ముఖ్యంగా నా కుటుంబ సభ్యులకి మీడియా మిత్రులకు కాలనీ వాసులకు



ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు.. ఏ .రాజేష్, ఆర్ హరికృష్ణ ,ఎస్ ప్రభు, ఎం విశ్వం, పి హరీష్ రావు, ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, కిషోర్ కుమార్, ఏ సుశీల్, ఏ మహేష్, ఏ సునీల్, ఏ రాజేష్, ఏ అనిల్ ,బి మధు, బి క్రాంతి, భాను, మహేష్, అఖిల్... ఇతర బంధుమిత్రులు కాలనీవాసులు పాల్గొన్నారు

# బిజెపి ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా




ఆర్మూర్ జూలై 30, వాస్తవ తెలంగాణ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆర్మూర్ మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఏదైతే మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విజిలెన్స్ కి రాసిన ఫిర్యాదు పై వెంటనే ముఖ్యమంత్రి స్పందించి విచారణ వేగవంతం చేయాలని అలాగే కాలం చెల్లిన %దీూ%-4 వాహనాల కొనుగోలు పై అక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపులపై విచారణ జరిపించాలని అలాగే ఆర్మూర్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోగల అసైన్డ్ భూములను గుర్తించే విధంగా ఆర్డీవో గారికి లేఖ రాయాలని మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఒకసారి కూడా ఆర్మూర్ మునిసిపల్ లో జరుగుతున్న అక్రమాల గురించి విచారణ జరిపించలేకపోవడం సిగ్గుచేటని జిల్లా కలెక్టర్ మున్సిపల్ ఆఫీసును కలెక్షన్ ఆఫీస్ గా మార్చేశారని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే రద్దయిన ఇంటి నెంబర్లను రిజిస్ట్రేషన్ చేయకుండా మున్సిపల్ కమిషనర్ సబ్ రిజిస్టర్ కు నివేదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్ పట్టణ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ప్రకాష్ యువమోర్చా నాయకులు ప్రశాంత్ ఉదయ గౌడ్ భరత్ కుమార్ బాశెట్టి రాజ్ కుమార్ దక్షిణామూర్తి విజయానంద్ రాము కిరణ్ జగిర్దార్ శ్రీనివాస్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## రాజాసాబ్.. మిస్టర్ బచ్చన్..

# లీడింగ్ బ్యానర్ లైనప్‌లో క్రేజీ చిత్రాలు



కథ బాగుంటే సినిమా ఎక్కువమంది ప్రేక్షకులకు చేరువవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. టాలీవుడ్‌లో కథాబలమున్న సినిమాలు చేసే లీడింగ్ బ్యానర్లలో ఒకటి టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. బ్రో, ధమాకా లాంటి బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన ఈ టాప్ బ్యానర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో వినోదాన్ని అందించేందుకు రెడీ అంటోంది.ఓ వైపు క ం ట ె ం ట ్ క ం ప్రాధాన్యమిస్తూనే.. కమర్షియల్ ఎంటర్‌టైనర్లను తెరకెక్కిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ బ్యానర్ ఖాతాలో రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మిస్టర్ బచ్చన్ , ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్ తోపాటు మిరాయి, అడివి శేష్ %+%2 సినిమాలున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మిస్టర్ బచ్చన్ టీజర్ మాస్ మహారాజా స్టైల్‌లో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. మరోవైపు ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్ గ్లింప్స్ కూడా అభిమానులకు కావాల్సిన ట్రీట్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది.వీటిలోపాటు బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్–గోపీచంద్ మలినేని కాంబోలో కూడా సినిమాను ప్రకటించింది పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. మొత్తానికి తెలుగు ప్రేక్షకులకు కావాల్సిన పక్కా వినోదాన్ని అందించేందుకు టీజీ విశ్వప్రసాద్ టీం గట్టిగానే ఫిక్సయినట్టు అర్థమవుతుందంటున్నారు సినీ జనాలు.

# కల్యాణ్‌రామ్ ఫైరింగ్ మూడ్..



## క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అశోక క్రియేషన్స్ తెరకెక్కిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునీల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.అలా ఎలా సినిమా తర్వాత అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ మూవీ క్లైమాక్స్ షూట్ పూర్తయింది. ఈ కీలక సన్నివేశాన్ని కల్యాణ్ రామ్ టీం 30 రోజులకుపైగా చిత్రీకరించిందట. హైదరాబాద్ శివారు ప్రాంతంలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఈ షెడ్యూల్‌ను చిత్రీకరించారు. అంతేకాదు క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. ఇది కల్యాణ్ రామ్ కెరీర్‌లోనే భారీ మొత్తం కావడం విశేషం.బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రావ్–ంతోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందన్న వార్త ఇప్పుడు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తోంది. సోహైల్ ఖాన్, సయీ మంజ్రేకర్, శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# భారత గడ్డపై 'వరల్డ్ కప్'ల జాతర..



క్రికెట్‌ను ఎంతగానో అభిమానించే భారత గడ్డపై వరల్డ్ కప్‌ల జాతర జరుగనుంది. వచ్చే ఆరేండ్లలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ఐసీసీ ట్రోఫీలకు ఇండియా ఆతిథ్యమివ్వనుంది. అవును. మీరు చదివేది నిజమే. ప్రపంచ క్రికెట్‌లో కింగ్ మేకర్ అయిన భారత క్రికెట్ నియంత్రణ మండలికి ఐసీసీ ఇస్తున్న బంపర్ ఆఫర్ ఇది. 2025 నుంచి 2031 వరకూ భారత్ వేదికగా నాలుగు వరల్డ్ కప్‌లు జరుగనున్నాయి. వచ్చే ఏడాది బీసీసీఐ మహిళల వరల్డ్ కప్ పోటీలను నిర్వహించనుంది. అనంతరం 2026లో భారత్, శ్రీలంకలతో కలిసి సంయుక్తంగా పు–రుషుల టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఆతిథ్యమివ్వనుంది. ఇక 2029లో ఇండియా వేదికగా ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ జరుగనుంది. ఆ తర్వాత రెండేండ్లకు జరుగబోయే వన్డే వరల్డ్ కప్ హక్కులను బంగ్లాదేశ్‌తో కలిసి బీసీసీఐ దక్కించుకుంది.

# ఉన్నత విద్య - పరిశోధన విధానం పై పుస్తక రచన



## ఎన్జి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలినాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండలో "ఉన్నత విద్య -పరిశోధన విధానం పై పుస్తకావిష్కరణ" కార్యక్రమం మంగళవారం నాడు కళాశాల గ్రంథాలయ సమాచార కేంద్రం, గ్రంథ పాలకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ రచించిన పుస్తకాలు పరిశోధన విధానం, మరియు ఉన్నత విద్యలో ఎలక్ట్రానిక్ సమాచార వనరులు పై పుస్తకాలు పై రచించి ప్రచురించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మరియు అధ్యాపకుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగిందని తెలిపారు. పుస్తక రచయిత డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్, కళాశాల గ్రంథపాలకులు మాట్లాడుతూ పరిశోధన విధానం పుస్తకం విద్యార్థులకు పరిశోధన, వివిధ రంగాలలో నూతన మార్పులు–సమస్యలకు పరిశోధన ఎలా చేయాలనేటువంటి అంశాలపై పూర్తిగా సమాచారం ఈ రీసెర్చ్ మెథడాలజీ అనే పుస్తకంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క భారతీయుడు కంప్యూటర్, మొబైల్ ద్వారా ఇంటర్నెట్లో ఉచితంగా సమాచారాన్ని ఎలా వెతకాల్లో, ఏవిధంగా ఉపయోగించుకోవాలో వెబ్సైట్లు, ఎలక్ట్రానిక్ బుక్స్,ఎలక్ట్రానిక్ జర్నల్స్ సమాచార వనరులు ముఖ్యంగా ఉన్నత విద్యలో సాహిత్యం, సాంకేతికత, పరిశోధన వ్యాసాలపై సమాచారము ఈ ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్–పరిశోధన విధానం అనే పుస్తకాలలో విపులంగా సమాచారం అందుబాటులో ఉన్నదని డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణ అధికారి బి నాగరాజు, డాక్టర్.కృష్ణ కౌండిన్య, డాక్టర్ దీపిక, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ బాలస్వామి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ యాదగిరిరెడ్డి, యాదగిరిరావు, నాగిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ నారాయణ రావు, ముత్తయ్య, నాగరాజు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, చంద్రయ్య, అసిస్టెంట్ లైబ్రేరియన్ మణెమ్మ, గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ సూదిని వెంకటరెడ్డి, కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం







వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిరైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రామన్నపేట రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ఊరిలో మరియు పత్తిలో తీసుకోవలసినటువంటి ముఖ్యమైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రెండవ దశ రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి రెండవ దశలో లక్ష నుండి 1,50,000 వరకు రుణం పొందినటువంటి రైతులకు మాఫీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులతో పాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను మంగళవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి డి రవికుమార్ సమక్షం లో లెక్కించగా 3,01,083(మూడులక్షల ఒకవెయ్యి ఎనభైమూడు రూపాయలు మాత్రమే) 57రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , మున్సిపల్ ఏ ఈ సత్యాలక్ష్మి, మౌలాలి సెక్టార్ ఎస్ఐ గణేష్, మల్కాజ్ గిరి పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ ఎస్ సత్యనారాయణ , దేవేందర్, ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు , గణేష్(కన్న) భక్తులు, , రత్నమాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, కొండ లలిత,సుధారాణి, జయశ్రీ, రేణుకా, సుబ్బారావు, బుచ్చిబాబు, పరవతవర్ధిని, పద్మజ, కె పద్మ , మీనాక్షి, నారాయణమ్మ, వసంత, ఏ పద్మ, వరలక్ష్మి, స్వరూప,ధనలక్ష్మి మంజుల, తదితర భక్తులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు సాంకేతిక శిక్షణా కార్యక్రమం





కూసుమంచి వాస్తవ తెలంగాణ: మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ మరియు ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో "ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ మరియు క్షేత్రస్థాయి సందర్శన" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా, కోడేరు మండలం, నర్సాయిపల్లి, కొండ్రావుపల్లి, బావాయిపల్లి మరియు పాస్పుల గ్రామాలకు చెందిన నాలుగు సహకార సంఘాల నుంచి 20 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈరోజు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రీ జి. శ్రీనివాసరావు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఆత్మ, అశ్వారావుపేట డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారు మాట్లాడుతూ. నాణ్యమైన చేప పిల్లలను ఎంపిక చేసుకునేటప్పుడు తీసుకోవలసిన మెలకువలను గురించి, చేప పిల్లలను రవాణా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించి క్షేత్రసా–ధయిలో మత్స్య రైతుల చేత సీడ్ ప్యాకింగ్ను చేసి చూపించారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ.... "చేపల మేత తయారీలో వాడే వివిధ రకాలైన ముడి పదార్థాలను గురించి, వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. అదేవిధంగా చేపల కోసం ఆహారంగా వాడే మేతను మత్స్య రైతులతో క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా తయారుచేసి చూపించారు మరియు క్షేత్రస్థాయిలో మత్స్య రైతులకు దేశవాళీ తెల్ల చేపల బ్రీడింగ్ గురించి మత్స్య రైతులకు వివరించి వారి చేత బ్రీడింగ్ కోసం చేపలకు ఇంజక్షన్స్ వేయించి, బ్రీడింగ్ పూల్ లో విడుదల చేయించారు.అదేవిధంగా శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ. బంగారు తీగ చేపల యొక్క బ్రీడింగ్ గురించి మత్స్య రైతులకు వివరించి 1:2 రేషియోలో మగ ఆడ చేపలను బ్రీడింగ్ హాపా లో, క్షేత్రస్థాయిలో మత్స్యకారులచేత బ్రీడింగ్ కు పెట్టించారు. అలాగే మగ, ఆడ చేపలను గుర్తించే లక్షణాలను గురించి క్లుప్తంగా మత్స్యకారులకు వివరించారు. అదేవిధంగా చేపల చెరువులలో వృక్ష, జంతు ప్లవకాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో వివరించి వారి చేత క్షేత్ర–స్థాయిలో చేపల చెరువులో ఫర్టిలైజేషన్ చేయించారు.

# అసెంబ్లీని ముట్టడించి తీర్థం





కూసుమంచి వాస్తవ తెలంగాణ: రేపు 31 న చలో అసెంబ్లీ ముట్టడించి తీరుతాం ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అసెంబ్లీ ముట్టడికి వేలాది గా తరలి రావాలని విద్యార్థి,నిరుద్యోగ యువతకు పిలుపునిస్తున్న గొర్రెపాటి రమేష్ విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలని,ఉద్యోగ క్యాలెండరు ని ప్రకటించాలని, సిజనల్ వ్యాధులని అరికట్టాలని, వైద్య రంగం లో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ ఉద్యోగాలని వెంటనే భర్తి చేయాలనీ, తదితర డిమాండ్ చేస్తూ రేపు జులై 31 న చలో అసెంబ్లీ కి %ూణూఖ –ూ% ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందనీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విద్యార్థి యువతరానికి %ూ% ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పిలుపునిచ్చారు పత్రికా ప్రకటన లో గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి వస్తే విద్యా రంగానికి.15 %నిధులని కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించి, ఇప్పుడు 7%నిధులని కేటాయించడం జరిగిందనీ, ఇది విద్యా రంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినారు. వెంటనే బడ్జెట్ ని సవరించి 30%నిధులని కేటాయించాలని డిమాండ్ చేస్తూ రేపు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని వందలాది కార్యకర్తలతో ముట్టడించి తీరుతామని విద్యార్థులు, య–ువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794